# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 21
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
అక్టోబర్ 01, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

ఉపాధ్యాయురాలిపై

## దాడి

- అడ్డుకున్న పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి
- వివాహేతర సంబంధంపై అనుమానం





## బల్దియాలో.. దొంగలు పడ్డారు

ఇంతకాలం డీజిల్, పెట్రోల్ దొంగతనాలకే పరిమితమైన బల్దియా కార్యాలయంలో ఇప్పుడు గ్రిల్స్ దొంగలు కూడా తోడయ్యారు. గ్రేటర్ వరంగల్ మునిసిపల్ ప్రధాన కార్యాలయం చుట్టూ రక్షణగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేశారు. అయితే ఆ గ్రిల్స్ కే రక్షణ కరువైంది. బల్దియా కార్యాలయానికి రక్షణగా సెక్యూరిటీ, నైట్ వాచ్ మెన్ ఉన్నప్పటికీ సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గోడలు కూల్చి గ్రిల్స్ ఎత్తుకెళ్లారు. దీంతో బల్దియా కార్యాలయంలో పర్యవేక్షణ లోపం మరోమారు బట్టబయలైంది.

–వరంగల్ వాయిస్, వరంగల్



2లో..

## హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులు

- దసరా పండుగ సందర్భంగా ఏర్పాట్లు
- రీజనల్ మేనేజర్ విజయభాను

## విస్తృత ఏర్పాట్లు చేయండి

- బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



2లో..

## మీ బాధ్యత మాదే

- వయోవృద్ధులకు సీతక్క హామీ
- రవీంద్రభారతిలో ఉత్సాహంగా అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుక



8లో..

# డెంటల్ డాక్టర్.. కావలెను






ప్రజల ముంగిట మెరుగైన సదుపాయాలు అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలు ఆశించిన ఫలితాలను ఇవ్వడం లేదు. పేరుకు జిల్లా కేంద్రాలుగా గుర్తింపు పొందినప్పటికీ సిబ్బంది కొరత ప్రధాన సమస్యగా మారుతోంది. ఇదే పరిస్థితి జిల్లా ఆస్పత్రిలో కనిపిస్తోంది. మానుకోట ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో జిల్లా ఆస్పత్రిని ఏర్పాటు చేసినప్పటికీ అందులో చాలినంత సిబ్బందిని నియమించకపోవడంతో స్థానికంగా ఉండే పేదలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. పంటినొప్పితో వస్తే పట్టించుకునే వారే కరువయ్యారు. రెండు నెలలుగా డెంటల్ డాక్టర్ కుర్చీ ఖాళీగానే ఉంటున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో దంత సమస్యలతో బాధపడే వారు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ విషయంలో జిల్లా పెద్దలు తగిన చర్యలు తీసుకొని వెంటనే డెంటల్ డాక్టర్ ను నియమించాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

-వరంగల్ వాయిస్, మహబూబాబాద్


వివరాలు 2లో..

- రెండు నెలలుగా ఖాళీగానే ఉన్న పోస్ట్
- మానుకోటలో పేదలకు అందని వైద్య సదుపాయాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న రోగులు




# డెంటల్ డాక్టర్.. కావలెను

- రెండు నెలలుగా ఖాళీగానే ఉన్న పోస్ట్
- మానుకోటలో పేదలకు అందని వైద్య సదుపాయాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న రోగులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పేదల కల్పతరువు.. ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకునే జిల్లా ఆస్పత్రిలో కనీస వసతులు, వైద్యం కరువైంది. పలు విభాగాల్లో వైద్యులతోపాటు చాలినంత సిబ్బంది లేకపోవడంతో అరకొర వైద్యం అందుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఆస్పత్రిలో ఏ వ్యాధికైనా సరియైన వైద్యం అందించేలా ఇద్దరు, ముగ్గురు స్పెషలిస్ట్ డాక్టర్లతోపాటు ఆయా విభాగాల్లో కావాల్సినంతమంది నర్సులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. కాని డెంటల్ విభాగంలో వైద్యుడి కుర్చీ గత రెండు నెలలుగా ఖాళీగానే ఉంది. ఈ ఆఖాళీని భర్తీ చేయడంలో అధికారులు, పాలకులు ఆసక్తి చూపకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారు.

### పంటి సమస్య అంటే..

మహబూబాబాద్ జిల్లాలో అధిక శాం పేద ప్రజలే జీవనం సాగిస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వ ఆస్పత్రులే పెద్ద దిక్కు. ప్రైవేటు దావఖానాల్లో వేలకు వేలు ఖర్చు పెట్టుకునే స్థోమత లేక వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి వస్తే పంటి డాక్టర్ లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఎవరైనా పంటి సమస్యతో ఆసుపత్రికి వస్తే అంతే సంగతులు. ఉన్న నొప్పి పోను కొత్త నొప్పి వచ్చిందని బాధపడాల్సిందే తప్ప పరిష్కారం చూపడం లేదు. అయితే డైట్ విభాగంలో పనిచేస్తున్న ఓ డాక్టర్ ప్రస్తుతం డెంటల్ విభాగంలో నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా డెంటల్ విభాగంలో రెగ్యూలర్ డాక్టర్‌ను నియమించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులు

- దసరా పండుగ సందర్భంగా ఏర్పాట్లు
- రీజనల్ మేనేజర్ విజయభాను

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దసరా పండుగ సందర్భంగా ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా వరంగల్ రీజియన్ పరిధిలో అక్టోబర్ 1నుంచి 12వ తేదీ వరకు మొత్తం 850 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వరంగల్ రీజనల్ మేనేజర్ డి.విజయభాను తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మహాలక్ష్మి పథకం దృష్ట్యా ప్రయాణికుల రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రయాణికులకు రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా వరంగల్ రీజియన్ అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. హనుమకొండ నుంచి ఉప్పల్ వరకే కాకుండా పరకాల, భూపాలపల్లి, కాళేశ్వరం, నర్సంపేట, మహబూబాద్, తొర్రూర్, జనగామకు కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆయన వెల్లడించారు. డిపోలవారీగా ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు స్పష్టం చేశారు. హనుమకొండ డిపోకు 125, జనగామకు 120, వరంగల్-1కు 125, వరంగల్-2కు 125, మహబూబాద్ కు 47, నర్సంపేటకు 119, పరకాలకు 93, తొర్రూరుకు 48, భూపాలపల్లికి 48 కేటాయించటన్లు తెలిపారు. ప్రయాణికులు అందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని రీజనల్ మేనేజర్ డి.విజయభాను కోరారు.



# ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు



**వరంగల్ వాయిస్, హన్మకొండ:** హంటర్ రోడ్డు లోని రామారావు కాలనీలో బొడ్డెమ్మ పండుగను స్తానిక మహిళలు ఆనందోత్సాల నడుమ గణంగా నిర్వహించారు. నాలుగవ రోజున బొడ్డెమ్మను చక్కగా అలంకరించి, దీపాలు వెలిగించి సాంప్రదాయ నృత్యాలతో, పాటలు పాడుతూ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టేపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ కంప్యూటర్స్ నిర్వహురాలు శ్రీమతి హేమలత, వసంత, కరుణశ్రీ, రమ్య, స్రుజన, రమ పాల్గొన్నారు.

# బతికించండి..!

**ఆసుపత్రి నుంచి వేడుకున్న విద్యార్థి**

**చందాలు వేసి వైద్యం అందించిన అధ్యాపకులు**

**అండగ నిలిచిన కలెక్టర్, ఎమ్మెల్సీ**



**వరంగల్ వాయిస్, డోర్నకల్:** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థి రమావత్ అశోక్ ఇటీవల డెంగ్యూ జ్వరం బారిన పడ్డాడు .ఆ బాలుడికి థైరాయిడ్, షుగర్ తో పాటు లివర్, కిడ్నీ సంబంధించిన వ్యాధులు సోకి దీనావస్థకు చేరుకున్నారు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో కూలీ పనులు చేస్తూ తల్లి పోషించుకుంటుంది. గత వారం రోజులుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. అయితే చికిత్స నిమిత్తం ప్రతిరోజు రూ.2,500 విలువచేసే మందులు ఇంజక్షన్ రూపంలో ఇవ్వాలని అక్కడి వైద్యులు సూచించారు. రెక్కాడితేనే డొక్కాడే తాము అంత ఖర్చు భరించలేమని బాలుడు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజిలిన్ కు అశోక్ అమ్మమ్మ రామ పరిస్థితి వివరించింది. చికిత్స పొందుతున్న విద్యార్థి అశోక్ టీచర్ నేను బతకనేమో అని విలపించాడు. దీంతో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తమకు తోచినంత డబ్బును చందాలుగా వేసుకొని అశోక్ అమ్మమ్మకు అందించారు. స్పందించిన కాంప్లెక్స్ హెచ్ఎం బండి నరసింహారావు జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుంచి విరాళాలు సేకరించి బాధిత విద్యార్థి అమ్మమ్మకు అందజేశారు. ఇంతే కాకుండా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కి విషయం వివరించగా ఎంజీఎం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడిన ఆయన విద్యార్థికి కావాల్సిన వైద్య సదుపాయాలు అందించాలంటూ ఎంజీఎం వైద్యులకు సూచించారు. మానుకోట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కూడా స్పందించి కావాల్సిన వైద్య సదుపాయాలు అందించాలన్నారు. దీంతో అక్కడి వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో అశోక్ కు మెరుగైన వైద్యం అందించారు. అశోక్ ను వైద్యులు డిశ్చార్జ్ చేశారు. మంగళవారం అమ్మమ్మతో కలిసి అశోక్ ఉపాధ్యాయులను కలిసి హత్తుకున్నాడు. తక్షణమే స్పందించిన ఉపాధ్యాయులు సహాయ సహకారాలు అందించి తన మనవడికి పునర్జన్మ నిచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి అశోక్ ఆరోగ్యం నిలకడగా ఉందని అక్కడి వైద్యుల సూచన మేరకు మందులు వాడుతున్నాడని ఆమె తెలిపారు.



# విస్తృత ఏర్పాట్లు చేయండి

- బతుకమ్మ, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖామాత్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన జిల్లా యంత్రాంగం, జీడబ్ల్యూఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం (ఉర్సు గుట్ట) కరీమాబాద్ ప్రాంతంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి, పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి మంత్రి సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీ సలీమా, అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు మరుపల్ల రవి, పల్లం పద్మ రవి, గుండు పూర్ణచందర్, దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, ఉపాధ్యక్షులు వొగిలిశెట్టి అనిల్ కుమార్, గోనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, పోగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలు సుంకరి సంజీవ్, బజ్జూరి వాసు, పూదని అజయ్, బత్తిని అఖిల్ గౌడ్, నాగపురి అశోక్, బొల్లం రాజు, కార్యదర్శులు నాగపురి మహేశ్, నరిగె శ్రీను, గట్టు గోవర్ధన్, కత్తెరశాల వేణు, వొడ్నాల శ్రీను, బొల్లం మధు, మోడెం రాజశేఖర్, బి.రంజిత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి డివిజన్ లోని పలు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే, అంగన్వాడీ టీచర్లను పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ లోని అంగన్వాడీ కేంద్రం టీచర్ సంధ్య, బీరన్న కుంట అంగన్వాడి కేంద్ర టీచర్ స్వరూప, భగత్ సింగ్ నగర్ అంగన్వాడీ కేంద్ర టీచర్ శ్రీలత ద్వారా అంగన్వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానిక గర్భిణీ స్త్రీలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలని, పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు యువత ముందుకు రావాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి యువత ముందుకు రావాలని జిల్లా రూరల్ సీఐ సర్వయ్య పిలుపునిచ్చారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు మెమొంటో సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అజీజ్ బేగ్, ఎన్ ఎస్ఎస్ పీవో మధు,స్టేట్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, మాచర్ల స్టేట్ ఉమెన్ సెల్ సభ్యురాలు వాణి, జనరల్ సెక్రెటరీ మడిపెద్ది సంధ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, కొనకటి మహేందర్ రెడ్డి, సందీప్ రెడ్డి కొనకటి, నరేష్, పొలుసాని విక్రమ్ రావు, విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వయో వృద్ధులు జీవన శైలిని మార్చుకోవాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ వయోవృద్ధులు తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిణి వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డీఆర్డీఓ శాంతి కుమారి, సీడీపీఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు,

# దళితుల మధ్య చిచ్చుపెట్టొద్దు

**ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు పునరాలోచించాలి**

**మాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ శివకుమార్**



**వరంగల్ వాయిస్, వెంకటాపురం :** దళితుల మధ్య చిచ్చుపెట్టే ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు పునరాలోచన చేయాలని, క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్ల ఎత్తివేత కుట్రగా తాము భావిస్తున్నామని, ఐక్యంగా ఉన్న దళితులను విడదీయడానికి కుట్ర జరుగుతుందని వెంకటాపురం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం వెంకటాపురం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో సాధన పెళ్లి చిట్టిబాబు అధ్యక్షతన మాలల ఐక్యవేదిక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ఐక్యవేదిక ములుగు కన్వీనర్ గంపల శివకుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయడానికి మాలలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ తీర్పు పై దేశ వ్యాపితంగా ఆందోళనలు జరుగుతున్నాయని, కాబట్టి, సుప్రీంకోర్టు తీర్పును పునః పరిశీలించి ఈ తీర్పును వాపసు తీసుకోవాలని కోరారు. వర్ధనపేట నియోజకవర్గంలో గతంలో మంద కృష్ణ మాదిగ ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు డిపాజిట్ ఎందుకు కోల్పోయారో మాదిగలు ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. దళితుల మధ్య చిచ్చుపెట్టే విధంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. ఈనెల 25 నుంచి గ్రామస్థాయి నుండి పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టి గ్రామస్థాయి నుంచి మాలలను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు.

**నూతన అడహాక్ కమిటీ ఎన్నిక..**

అనంతరం ఐక్య వేదిక కమిటీ సభ్యులు అడహాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కో కన్వీనర్ గా సాధన పల్లి చిట్టిబాబు, అధ్యక్షుడిగా మంచాల భూషణం, కార్యదర్శిగా పొంది భరత్ కళ్యాణ్, సభ్యులుగా లక్కమల్ల మోహన్ రావు, సంగం విద్యాసాగర్, నంది వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కన్వీనర్ గంపల శివకుమార్, జిల్లా కోకన్వీనర్ గోగుల మూడీ హరికృష్ణ, సీనియర్ నాయకులు కాల్వ సుందర్రావు, మైస క్రిస్టియన్ దాస్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గుడులు కడితే బిచ్చగాళ్లు తయారవుతారని సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు కించపరిచే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే నాగరాజు ఎమ్మెల్యేగా కొనసాగే నైతిక హక్కు కోల్పోయారన్నారు. హిందువుల ఓట్లతో గెలిచి గుడులు కడితే బిచ్చగాళ్లు తయారవుతారని అనడం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనన్నారు. ఇప్పటికైనా వారు తమ తప్పును గమనించి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ, వర్ధన్నపేట రూరల్ మండలాధ్యక్షుడు పెద్దూరి రాజు, రాయపురం కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఐత రవి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రావణ్ కుమార్, యువర్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ చెంగల సురేష్, సీనియర్ నాయకులు దేవేందర్ రావు, నాంపల్లి యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపి, ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ పిల్లలకు పేట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** నగరంలోని 40వ డివిజన్ పరిధిలోని అంగన్ వాడీ కేంద్రంలో డాక్టర్ దాసి రాజమల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసి రాందేవ్ 20మంది చిన్నారులకు పేట్లు, స్పూన్ లను పంచారు. ఈ సందర్భంగా రాందేవ్ మాట్లాడుతూ ఉర్సు, కరీమాబాద్ ప్రాంతాల్లో డాక్టర్ రాజమల్లయ్య ఎంతో మంది నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించి అందరిచేత ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. ఆయన జ్ఞాపకార్థం తనవంతుగా చిన్నారులకు చిరు సాయం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. పిల్లలకు విద్యతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. గర్భిణులు, చిన్న పిల్లలు ఆరోగ్యంగా జీవనం సాగించేందుకు కావాల్సిన సలహాలు, సూచనలను అంగన్ వాడీ కేంద్రంలో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ సీహెచ్ శ్రీలత, అంగన్ వాడీ ఆయా తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలను అభినందించిన కలెక్టర్

**వరంగల్ వాయిస్, సుబేదారి :** "జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం" సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో అహ్మదియ్య ముస్లిం యూత్ వరంగల్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో మంగళవారం తలసేమియా బాధితులను కాపాడేందుకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఈ రక్త దాన శిబిరానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు పి.ప్రావీణ్య విచ్చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. అనంతరం చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. అనంతరం తలసీమియా బాధితులకు కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. ఈ రక్తదాన శిబిరంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ డాక్టర్ జి.డా. జి.కిషన్ రావు, యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) గుల్లెపెల్లి శివ కుమార్ (రెడ్ క్రాస్), నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవ్ రాజ్, అహ్మదీయ ముస్లిం




కమ్యూనిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ముహమ్మద్ లతీఫ్ షరీఫ్, స్థానిక వరంగల్ అధ్యక్షుడు ముహమ్మద్ సలీం, ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షులు ముహమ్మద్ అహ్మద్ పాషా, స్థానిక యూత్ అధ్యక్షుడు కబీర్ పాషా, స్థానిక మిషనరీ ఇంచార్జి అయాన్ అహ్మద్ పాషా, సర్కిల్ ఇంచార్జి ఆసిఫ్ ఖాదీం, ఉమ్మడి వరంగల్ జిల్లా హ్యూమానిటీ ఫ్రస్ట్ ఇంచార్జి ముహమ్మద్ లతీఫ్, జిల్లా కమిటీ సభ్యులు ఖలీముల్లాహ్, వివిధ గ్రామాల అహ్మదీయ మౌల్వీ లు, మహిళా అధ్యక్షురాలు నజీమా, జనరల్ సెక్రెటరీ రుబీనా, తలత్ సలీం, కానిస్టేబుల్స్ బొట్టు కమలాకర్, జయరాజ్, భాస్కర్, కోలా రాజేష్, యాదా రవి కుమార్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, పల్లె రాజిరెడ్డి, రెడ్ క్రాస్ సిబ్బంది కరుణ శ్రీ, కల్పనా, రాజు, సుజాత రక్తదానంలో 50 మంది రక్తదాతలు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

## డాక్టర్ మేడారపు సుధాకర్



**వరంగల్ వాయిస్, కేయూ :** పద్మశాలి ఆడపడుచు, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సిద్దిపేట జిల్లాలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎంపీ రఘునందన్ రావు నూలు మాల మర్యాద పూర్వకంగా సమర్పించారు. ఈ సందర్భాన్ని కేటీఆర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా 'కళ్యాణ లక్ష్మి కి షాదీ'అని ట్యాగ్ లైన్ లతో సందర్భాన్ని వక్రీకరించి ఒక బీసీ, పద్మశాలి మహిళా మంత్రిపైన సోషల్ మీడియాలో దాడి చేయడం హేయమైనా చర్యగా భావిస్తున్నామని తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. కేయూ మొదటి గెట్ వద్ద వారు మాట్లాడుతూ తక్షణమే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంత్రి కొండా సురేఖకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే వారి ఇంటిపై 'చెప్పుల మాలలు విసిరే'కార్యక్రమాన్ని చేనేత, పద్మశాలి విద్యార్థి సంఘం, నిరుద్యోగ జేఏసీ తీసుకుంటాయని హెచ్చరించారు. పద్మశాలి కులం ఆత్మాభిమానం గల జాతి, ఇకనైనా బీఆర్ఎస్ అగ్రనాయకత్వం స్పందించి మహిళా మంత్రి కొండా సురేఖకు క్షమాపణ చెప్పి ఈ పని చేసిన వారికి తగిన బుద్ధి చెప్పి, మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్ గౌడ్, నిరుద్యోగ జేఏసీ కేయూ ఇంచార్జి అభిరామ్, సాయి వికాస్, రమేష్ చంద్ర, అరుణ్ కుమార్, కుమారస్వామి, నరేందర్, మొగిలి, తేజ, అనిల్, సాయిలతో పాటు నిరుద్యోగ, పద్మశాలి విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై అవగాహన సదస్సు



**వరంగల్ వాయిస్, పరకాల :** కాకతీయ మెడికల్ కాలేజ్ ఎన్నారై ఆడిటోరియం హాల్ లో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా డాక్టర్ రామక శ్రీనివాస్, శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన జీవన విధానం, శారీరక శ్రమ లేకపోవడం, ఆహారపు అలవాట్లలో మార్పుల కారణంగా ఆకస్మిక గుండెపోట్లు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్డియాక్ అరెస్ట్ ద్వారా చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. కాబట్టి, సడన్ కార్డియాక్ అరెస్ట్ అయిన సమయంలో ఆ వ్యక్తిని ఆసుపత్రికి చేర్చి వైద్య చికిత్స అందించే లోపు ఏమైనా జరిగే ప్రమాదం ఉందని, అటువంటి వారికి సత్వరమే ప్రాథమిక చికిత్స అందించాలంటే సీపీఆర్ పైన అవగాహన ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన అవసరం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని టీబీ హాస్పిటల్ ఐసీటీసి కౌన్సిలర్ రాపర్తి సురేష్, సంపూర్ణ సురక్ష మేనేజర్ ఇక్బాల్ పాషా అన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వరంగల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 31 వరకు హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా మంగళవారం రుద్రమదేవి మహిళా మండలి సహకారంతో హనుమకొండ నయింనగర్ వాగ్దేవి డిగ్రీ పీజీ కళాశాలలో కళాశాల ఇంచార్జి రజినీకాంత్ అధ్యక్షతన విద్యార్థులకు హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరికీ ఈ వ్యాధి గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ వ్యాధిపై అనుమానాలు ఉన్నవాళ్లు టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. రుద్రమదేవి మహిళా మండలి ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్ మాట్లాడుతూ హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో కలసి జీవించాలి, హెచ్ఐవీ, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గురించి, కండోమ్ ఉపయోగాలను తెలిపారు. హెచ్ఐవీ ఎయిడ్స్ ఆక్ట్ 2017, ఏఆర్ టీ మందులు, ఏపీఎస్ఏసీఎస్ ఆప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, యాద లక్ష్మి, మయూరి, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం



**వరంగల్ వాయిస్, రేగొండ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఎమ్మెల్సీ టీచర్స్ పదవీ కాలం మార్చి 29న ముగుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా (భూపాలపల్లి) 108 నియోజకవర్గంలోనీ మండలాలకు చెందిన అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభమైందని తహసీల్దార్ శ్వేతారావు పేర్కొన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ పదవీ కాలం మార్చి 29న ముగిస్తున్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశం మేరకు సెప్టెంబర్ (30) సోమవారం నుంచి అర్హులైన టీచర్లు నవంబర్ 6వరకు తమ ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో శ్వేతా రావు సూచించారు. టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల్లో తమ ఓటును కలిగి ఉండేందుకు అర్హులైన టీచర్స్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎలక్షన్ –కమిషన్ ఆదేశాలతో భూపాలపల్లి జిల్లాలోని 108 పరిధి మండలాలోని ఉపాధ్యాయులు నవంబర్ 6 వరకు తమ ఓటు నమోదు కోసం అవకాశాలు ఉన్న నేపథ్యంలో అర్హులైన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లను ఎమ్మార్వో శ్వేత రావు ఒక ప్రకటనలో కోరారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి చేయూత

### జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కడు పేదరికంలో ఇబ్బందులు పడుతున్న నిరుపేద పద్మశాలి కుటుంబానికి అఖిల భారత పద్మశాలి హనుమకొండ జిల్లా యువజన విభాగం అండగా నిలిచింది. దేవున్నపేట గ్రామానికి కస్తూరి కృష్ణ ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ ఆయనకు వచ్చే చాలీచాలని జీతంతో కుటుంబం గడవడం ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, రేషన్ బియ్యం రావడం లేదని, తిండికి ఇబ్బందవుతుందని, ఎవరైనా బియ్యం అందించాలని పద్మశాలి కుల పెద్దలను కలువగా పద్మశాలి యువజన విభాగం అధ్యక్షుడు పోరండ్ల కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్ ముందుకు వచ్చారు. ఆదివారం కృష్ణ కుటుంబాన్ని కలిసి రూ. మూడు వేల రూపాయల విలువచేసే బియ్యం బస్తాలను పంపిణీ చేసి ఓదార్పునిచ్చిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కృష్ణ కుటుంబానికి హామీ ఇచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, ఉపాధ్యక్షులు నల్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పులికంటి రాజేందర్, గౌడ శ్రీకాంత్, కనుకుట్ల లింగమూర్తి, గూడెం ప్రశాంత్, బిట్ల రాహుల్ పాల్గొన్నారు.

## డీఎస్సీకి ఎంపికైన బోడ సునీల్ కుమార్




**వరంగల్ వాయిస్, పరకాల :** మండలం పరిధిలోని నాగారం గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన బోడ సునీల్ కుమార్ నిన్న ప్రకటించిన డీఎస్సీ-2024 ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ గణితం లో ఉద్యోగం సాధించారు. గతంలో 2019, 2020 సంవత్సరాలలో బోడ సునీల్ కుమార్ జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా రాయపర్తి మండలంలో విధులు నిర్వహించారు. తరువాత గ్రూప్ 4 జాబ్ సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ సీపీఓ వరంగల్ లో ఈస్ట్ జోన్ డీసీపీ సీసీగా 3 సంవత్సరాలు విధులు నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగమే ధ్యేయంగా కష్టపడి చదివి 2023 గురుకులంలో టీజీటీ మాథమాటిక్స్ ఉద్యోగం సాధించి ప్రస్తుత వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నుంచి ప్రశంసలు పొందారు. ప్రస్తుతం ఎంజేపీ దంథాలపల్లి నందు టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు. నిన్న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాలలో కూడా స్కూల్ అసిస్టెంట్ మాథ్స్ పోస్ట్ తో 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి కష్టపడితే సాధించలేనిది లేదని నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. తాను ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో నాన్న మరణం చదువుని మధ్యలో ఆపేసినా కూడా తన అన్నయ్య ఎంతో పట్టుదలతో చదివి టీచర్ ఉద్యోగం సాధించి తన తమ్ముడిని కుడా ప్రయోజకుడిని చేయాలనే ధృడ సంకల్పంతో తన బాధ్యతను తీసుకొని తనని ముందుండి నడిపించారని తెలిపారు. అన్ని విషయాలలో ఏంతో సపోర్ట్ చేసి నేను ఈ స్థాయికి రావడానికి కారణంగా నిలిచిన తన అన్నయ్య అనిల్ కుమార్ టీచర్ (ఎస్ జీటీ జూకల్) ఆదర్శమని పేర్కొన్నాడు.

## పద్మ బ్రాహ్మణులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** పద్మ బ్రాహ్మణులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మలిపెద్ది కృష్ణశాస్త్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో మంగళవారం జిల్లా ఉపాధ్యక్షుడు మార్త రాజకుమార్ అధ్యక్షతన జిల్లా ప్రథమ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పద్మ బ్రాహ్మణులు పురోహితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు ఈ వృత్తిలో కొనసాగుతున్నారని, అర్హులైన నిరుపేదలందరికీ పెన్షన్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పద్మ బ్రాహ్మణులకు హెల్త్ కార్డులు జారీ చేసి కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. అనంతరం మార్కండేయ వ్రతాన్ని నిర్వహించారు. జిల్లా పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల ఓంకార్ శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర వేద పాఠశాల అధ్యక్షుడు క్యాతం రాజకుమార్ శాస్త్రి, ఫిలిం డైరెక్టర్, కర్ణాటక కుక్కి దేవాలయ కమిటీ సభ్యులు తౌటం శ్రీనివాస్, మాజీ ఎంపీడీవో గొల్లపల్లి విద్యాసాగర్, మత్స్యగిరి స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, పద్మ బ్రాహ్మణులు రంగు యాదగిరి, చిందం కర్ణాకర్, మామిడి శివ సాయి, మామిడి సురేష్, కుసుమ రామకృష్ణ, రాచర్ల రాజు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని నాగారం గ్రామ విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నాగారానికి చెందిన పల్లెర్ల విద్యాసాగర్– గీతాదేవిల కుమారుడు పల్లెర్ల మోక్షిత్ కుమార్ నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి సింగరేణి ఇన్ స్టిట్యూట్ అఫ్ మెడికల్ గవర్నమెంట్ కాలేజీ రామగుండంలో సీటు సాధించాడు. కడు పేదరికం నుంచి ప్రైవేట్ విద్యను అభ్యసించే స్తోమత లేక, తల్లితండ్రుల పేరు నిలబెట్టాలనే తపనతో చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో 5వ–10వ తరగతి వరకు టీఎస్ఆర్ఎస్ వేలేరు గురుకులంలో, ఇంటర్మీడియట్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల అలుగునూర్ లో విద్యను అభ్యసించి ఉన్నంతమైన చదువులకు అర్హత సాధించి పేదరికం అనేది తన చదువులకు అడ్డుకాదని నిరూపించడం జరిగింది. తన చిన్ననాటి నుంచి పేదరికంతో ఎన్నో అడ్డంకులను ఎదుర్కొంటూ.. తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ఉన్నంతమైన చదువు చదవాలనే పట్టుదలతో సీటు సాధించి తన తల్లిదండ్రుల కళ్లల్లో సంతోషాన్ని నింపాడు. అతడి ప్రతిభను పలువురు బంధువులు, గ్రామస్థులు అభినందిచారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పాఠశాలలోని బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మ ఆటపాటలతో కోలాటాలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మ గౌరవ పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, వేద, కీర్తి రెడ్డి, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** బతుకమ్మ పండుగ పురస్కరించుకొని ముందస్తు సంబరాలను మండల కేంద్రంలోని విస్ డమ్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో ఘనంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగకు మొదటి స్థానం ఉంటుందని, తెలంగాణ ప్రజల సంస్కృతి, పండుగలను విద్యార్థులకు తెలియజేయడానికి పాఠశాలలో ప్రతి సంవత్సరం వేడుకలు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ అన్నారు. విద్యార్థులు వారి ఉపాధ్యాయురాళ్లతో కలిసి ఆటపాటలతో ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

## సమత హైస్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని రెడ్డి కాలనీ ( పాలజెండా )పరిధిలోని సమత హైస్కూల్ లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులు ముందుగానే పూల పండుగను ఘనంగా నిర్వహించారు. పిల్లలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి దాన్ని చుట్టూ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందించారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కరుణా సాగర్ రావు, భారతీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగర పరిధిలోని శ్రీనివాస రామానుజన్ కాన్సెప్ట్ స్కూల్ లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి పాఠశాల ఆవరణలో ఎంతో ఉత్సాహంతో ఆడారు. పాఠశాల కరస్పాండెంట్ అరుణారాజి రెడ్డి పాఠశాలలో ఎత్తైన బతుకమ్మను పేర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ శ్రీ లయన్ ముచ్చరాజి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలతో పాటు తల్లులు కూడా బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యులయ్యారు. పిల్లలు, ఉపాధ్యాయులు, అతిథులు, తల్లులు అందరి కలిసి సంప్రదాయ దుస్తులతో బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం,నృత్యాలతో అలరించారు. బతుకమ్మలతో హాజరైన పిల్లలకు, తల్లులకు ఉత్తమ బహుమతులను ముఖ్య అతిథి చేతుల మీదుగా అందించారు. తెలంగాణ సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేయడానికి బతుకమ్మ పండుగని నిర్వహించిన పాఠశాల యజమాన్యాన్ని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, విద్యార్థులు, తల్లులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పసునూటి న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కొత్తవాడ 80 ఫీట్ రోడ్డులోని న్యూరో సర్జన్ డాక్టర్ గజ్జల అభిలాష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పసునూటి న్యూరో అండ్ మల్టీ స్పెషాలిటీ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు హాస్పిటల్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకతీయ కళాతోరణం జ్ఞాపికను హాస్పిటల్ యాజమాన్యం మంత్రి సురేఖకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శలో అలరించిన బతుకమ్మ సంబరాలు




**వరంగల్ వాయిస్, కాటారం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో మంగళవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అలరించాయి. విద్యార్థినిలు రంగు రంగుల పూలతో బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులలో తరలివచ్చి సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉత్తమ బతుకమ్మలకు, సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్‌లో..



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్ లో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పాఠశాల ఆవరణలో ఓ చోట పెట్టి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో... అంటూ పాటలు పాడి కోలాటం వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిల, మినీ మేడం, బిచ్చు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిట్స్ అస్మాక పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని బిట్స్ అస్మాక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిట్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతికగా నిలిచేది బతుకమ్మ పండగ అన్నారు. తెలంగాణ ఆడపడుచులు సంబరంగా జరుపుకునే వేడుకని, ప్రకృతిని పూజించే పండగ బతుకమ్మ అని తెలిపారు . ఈ సందర్భంగా విద్యార్థులు రకరకాల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి చక్కని ఆటపాటలతో అలరించారు. అనంతరం రావణాసుర వధ జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంతోష్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏకశిలలో బతుకమ్మ సంబరాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని రెడ్డి కాలనీ ఏకశిలా కాన్సెప్ట్ స్కూల్ లో తెలంగాణ ఆడపడుచుల విశిష్ట పండుగైన బతుకమ్మ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి సుందరంగా అలంకరించి పాఠశాల ఆవరణంలో బతుకమ్మ ఆటను చప్పట్లతో సంప్రదాయ ఉయ్యాల పాటలు ఆలపిస్తూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను దాని నేపద్యాన్ని వివిధ రకాల పూలను వాటి వినియోగం వెనుక ఉన్న విశిష్టతను ఆరోగ్య విషయాలను వివరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి, ఉపాధ్యాయులు శోభ, జయ, హరిత, పావని, విజయలక్ష్మి, సుకన్య, కావ్యశ్రీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ..



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య బతుకమ్మ సంబరాలను ప్రారంభించి మాట్లాడారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని ఆరాధించే పండుగ అని అన్నారు. ఈ ప్రాచీన పండుగలు, సాంప్రదాయాలను భావితరాలకు తెలియచేయాలనే ఉద్దేశ్యముతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి వాటిని ఒకచోట పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు, కోలాటాలతో పాటలు పాడుతూ ఆడుతూ చేస్తున్న నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీలు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, యాస్మిన్, జె స్వప్న, కె రజిత, జహీరా, అఫ్రీన్, సిమ్రాన్, ఎ సుష్మిత, హెచ్ స్పందన, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి పాఠశాలలో..



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని ప్రాథమిక పాఠశాల పోలేపల్లిలో మహాలయ అమావాస్య పురస్కరించుకొని ముందస్తుగా బతుకమ్మ సంబరాలను పాఠశాల విద్యార్థినులంతా సహజసిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమా, సహ ఉపాధ్యాయులు స్వాతి,శ్రీనివాసరావు, సుమలత పాల్గొన్నారు.

# నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పత్రికా సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ పదేళ్లలో కలలు కన్న చరిత్ర నీది -పది నెలల్లో అభివృద్ధి చేసిన చరిత్ర నాది అని తెలిపారు. బీసీ ఐక్యత అంటున్న నువ్వు నీ చుట్టూ ఒక్కరన్న బీసీలను ఎదగనిచ్చావ అని ప్రశ్నించారు. నీ వెంట ఉన్న పుప్పాల ప్రభాకర్, సాంబయ్యలను ఎంత అనగదొక్కినవో మాకు తెలువదా అన్నారు. నేను రెడ్డి అయిన నా చుట్టూ మొత్తం బీసీ నేతలే ఉంటారు చూడు. నా దగ్గర అన్నికులాల వాళ్లు ఉన్నారు కానీ, నీ దగ్గర కులాలు ఏంటంటే కబ్జాల కులం, దోపిడీ కులం, గుండాల కులం మాత్రమేనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు గుండాలు, రౌడీలు అంటున్నావ్ నిన్న జరిగిన తంతులో నువ్వు కొట్టిచ్చిన తోట పవన్ ఉన్నాడు ఆయాన గుండాన అన్నారు. అవును నేను ఆస్ట్రేలియా పర్యటనకు పోయిన అక్కడ పదేళ్ల తెలంగాణ ఉత్సవాలకు నాకు ఆహ్వానం వస్తే కుటుంబంతో పోయిన మాట వాస్తవమే. ఆస్ట్రేలియా పర్యటనకు నన్ను ఆహ్వానించింది నీ కవితక్క మాజీ శిష్యుడు, నీ బాధితుడు కొరబోయిన విజయ్ అని పేర్కొన్నారు. అక్కడ నీ గురించి, నీ పార్టీ గురించి బాధితులు అంటున్న మాటలకు నువ్వు, నీ గురువు చచ్చిపోవాలని తెలిపారు. నీ రాజకీయ నేపథ్యం కబ్జాలు, వసూళ్లు, గుండాగిరి అని దుయ్యబట్టారు. ఇదే నీకు నేను ఇచ్చే చివరి సమాధానమన్నారు. తీరు మార్చుకో, కబ్జాలు చేసిన భూములను తిరిగి ఇచ్చేయమని హితవు పలికారు. నీ వ్యక్తిగత జీవితం దెబ్బకొట్టొద్దని చూస్తున్న వినయ్..?, నా ఫోన్ తెరిస్తే నీ బతుకు శంకరగిరి మాన్యాలే గుర్తుపెట్టుకోమని హెచ్చరించారు. నా సహనాన్ని పరిక్షించకు, నేను నోరు విప్పితే నీ పార్టీలో నిన్ను ఉంచరు యాదించుకో అని మండిపడ్డారు. 25 శాతం పనులను మీరు చేస్తే 75శాతం పనులను నిధులు సమకూర్చి, కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేశామని తెలిపారు. నేను మీరు చేసిన కొద్దోగొప్పో పనులను చెప్తున్నా, అసలు ఏమిచేయని నయీం నగర్ బ్రిడ్జి పనులను నేను చేసిన చెప్పుకోవడం నీ రాజకీయ విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. నువ్వు నాకు 48 గంటలు ఇవ్వడం కాదు, నేనే 12గంటలలో పూర్తి ఆధారాలతో మీడియా ముఖంగా నిరూపిస్తున్నని తెలిపారు. గతంలో నీ అనుచరులే పెద్దమ్మగడ్డ శ్మశాన వాటికను కూల్చితే నువ్వు చోద్యం చూశావు. కానీ, నేను పెద్దమ్మగడ్డ శ్మశాన వాటిక కూల్చివేసిన దోషులపై కేసు నమోదు చేయించానని చెప్పారు. మరి పెద్దమ్మగడ్డ బాధితులకు ఆ రోజు నువ్వు ఏమి చేశావ్ ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోమన్నారు. అన్న పేరుతో రాజకీయ పబ్బం గడిపిన నీచ చరిత్ర నీదే వినయ్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, సయ్యద్ రజాలి, పోతుల శ్రీమాన్, మొహమ్మద్ అంకుష్, అనుబంధ సంఘాల అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, బొమ్మతి విక్రం, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకట రాజ్ కుమార్, సీనియర్ నాయకులు రాంప్రసాద్, నల్ల సత్యనారాయణ, తౌటం రవీందర్, రహీమున్నిస్సా బేగం, కొలిపాక సతీష్, బంక సంపత్ యాదవ్, ఖుర్షీద్, డివిజన్ అధ్యక్షుడు ఎస్.కుమార్ యాదవ్, ఏ.శివాజీ, మొహమ్మద్ జాఫర్, బి.శ్రీధర్ యాదవ్, తాళ్లపల్లి సుధాకర్, నాయకులు బొంత సారంగం, చీకట్ ఆనంద్, క్రాంతి భరత్, వడ్డేపల్లి రవీందర్, కోన శ్రీకర్, నిఖిల్, హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** చేనేత ముద్దుబిడ్డ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడాన్ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇటీవల మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న సందర్భంగా అక్కడి ఎంపీ రఘునందన్ రావు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రికి వివరించి నూలుమాలను బహుకరించిన సందర్భాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుగా వక్రీకరించి పవిత్రమైన నూలును, చేనేతలను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దుర్మార్గ మన్నారు. ఆ అవమానం కేవలం సురేఖకు మాత్రమే కాదు మహిళలకు, చేనేత, బీసీ వర్గాలందరికీ జరిగిన అవమానంగా భావించాల్సి ఉంటుందన్నారు. అందుకు బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల మహిళలు రాజకీయంగా చైతన్యంతో ముందుకెళ్తుంటే సహించలేని వారు సోషల్ మీడియా వేదికగా హేయమైన చర్యలకు పాల్పడడం, అభ్యంతరకరమైన పోస్టులు పెట్టి అవమానించడం, ప్రతిష్టను దిగజార్చడం లాంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులు, ఖండించాలన్నారు. రాజకీయా లేమైనా ఉండొచ్చు గాక కానీ, వ్యక్తిగతంగా ఏమహిళ నైనా సరే అవమానించడం క్షమించరానిదన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేకుంటే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ఆరోగ్యవంతంగా ఉండాలంటే రక్తదానం చేయాలి

## వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.గోపాల్ రావు



**వరంగల్ వాయిస్, జనగామ :** ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరూ తరచుగా రక్త దానం చేయడం అలవాటు చేసుకోవాలని జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు అన్నారు. అక్టోబర్ 1న స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా ఆసుపత్రిలో గల రక్త నిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని మంగళవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జనగామ రక్తనిధి కేంద్రాన్ని బలోపేతం చేయాలని, అందుకు స్థానికంగా ఉండే స్వచ్ఛంద సంస్థలు, యువకులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. రక్తదానం చేసిన దాతలను ఆయన అభినందించారు. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని శుద్ధి జరిగి ఆరోగ్యవంతంగా ఉంటామని, యువకులలో ఉన్న అపోహలు తొలగించుకోవాలని ఆయన సూచించారు. రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యుడు కృష్ణ జీవన్ బజాజ్, జనగామ ఫీల్డ్ ప్రాపర్టీ కమిటీ జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ రోడ్రిక్స్ తొలుత రక్త దానం చేసి మొదలైన ఈ రోజు శిబిరంలో వివిధ సంస్థల నుంచి దాతలు పాల్గొని 31 యూనిట్ల రక్తదానం చేసినట్లు రక్త నిధి అధికారి డా.పి.కరుణాకర్ రాజు తెలిపారు. రెడ్ క్రాస్, లయన్స్ క్లబ్ ల ప్రతినిధులు, ఐఎంఏ, పాస్టర్స్ పాల్గొన్న ఈ శిబరంలో ఇంకా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అన్వర్, ఆర్ఎంఓ లక్ష్మీనారాయణ, నర్సింగ్ సూపరింటెండెంట్ సంగీత, పలు మార్లు రక్తదానం చేసిన పట్టణ ప్రముఖులు మల్లిగారి రాజు తదితరులు రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ జనగామ సొసైటీ చైర్మన్ డా.డి.లవకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతినెలా రెడ్ క్రాస్ పక్షాన ఒకరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తారని యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని కోరారు. అలాగే సేవాభిలాష గల ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, లయన్స్ క్లబ్ జనగామ అధ్యక్షుడు వై.సంజీవరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు జి.ప్రమోద్ కుమార్ గుప్తా, పాస్టర్స్ సామ్యూల్ కరుణాకర్, రవి కుమార్, రెవరెండ్ సీహెచ్ ప్రభాకర్, వైద్య ప్రముఖులు డా.ప్రభాకర్, డా ఎల్.అశోక్ కుమార్, డా. మోర్తాల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు బడ్జెట్ తయారు చేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** 2025-26 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనులను గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మంగళవారం ఎంపీడీఓ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో భాగస్వామ్య ప్రణాళిక పద్ధతిలో ఉపాధి హామీ పనుల ఎంపిక, లేబర్ బడ్జెట్ తయారు చేయుటకు అవగాహన కల్పించారు. పరకాల మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో రాబోవు ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 74 వేల 418 పని దినాలు, వాటికి సరిపోవు పనులను గుర్తించాలని, కూలీల ఖర్చుకు గాను రూ.8 కోట్ల 23 లక్షల 20వేలు, సామాగ్రి ఖర్చుకు గాను రూ.5, 48,80,000లకు గాను లేబర్ బడ్జెట్ అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశించారు. అక్టోబర్ 2న అన్ని గ్రామాల్లో లేబర్ బడ్జెట్ కోసం ప్లానింగ్ ప్రాసెస్ లో భాగంగా అన్ని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయాలని, నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం పరకాల మండలంలోని 10 గ్రామపంచాయతీలలో లేబర్ బడ్జెట్ లో పనులు ఎంపిక చేసి గ్రామపంచాయతీ తీర్మానాలు చేయాలని, అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, ఏపీఓ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ వెంకన్నకు నన్నపునేని పరామర్శ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని రామన్నపేటకు చెందిన మన తెలంగాణ దినపత్రిక సీనియర్ జర్నలిస్ట్ కుర్న వెంకటేశ్వర్లు (వెంకన్న)కు ఇటీవల కిడ్నీ స్టోన్, ఆపేండిక్స్ ఆపరేషన్ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ నుంచి వెంకన్న ఇంటికి రాగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎం ఎల్ ఏ నన్నపునేని నరేందర్ వెంకన్నను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ ఎలా జరిగింది. ఇప్పుడు ఆరోగ్యం ఎలా ఉంది, ఆరోగ్యం కుదుట పడే వరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. వెంకన్నను పరామర్శించిన వారిలో జర్నలిస్ట్ లు బత్తుల సత్యం, పి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ పరిరక్షణ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సూర స్రవంతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలిగా సూర స్రవంతిని నియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని, సమాజంలో మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు, జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయ లత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమీండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆ లెజండరీల గురించి
# నా పిల్లలకు చెబుతా

శోభిత ధూళిపాళ్ల. పేరుకి తెలిగింటి ముద్దుగుమ్మే కానీ హవా నడిపించేది మాత్రం బాలీవుడ్‌లో. అద్భుతమైన కథల ఎంపికతో పాటు తనదైన నటన శైలితో శోభిత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. అక్కినేని నాగ చైతన్యతో ఎంగేజ్మెంట్ తర్వాత ఈ భామ తరుచుగా న్యూస్‌లో కనిపిస్తున్నారు. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియన్ సెల్వన్' సినిమా ఫ్రాంచైజీతో ఆమె మరోసారి నేషనల్ వైడ్‌గా తన యాక్టింగ్ కెపాసిటీని నిరూపించుకున్నారు. 'పొన్నియన్ సెల్వన్`1' సినిమా రిలీజై రెండు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చిత్ర బృందంతో కలిసి ఆమె సందడి చేశారు. ఈ క్రమంలో ఆమె సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఒకటి వైరల్ అవుతోంది. తమిళనాడులో అత్యంత సంచలనం సృష్టించిన 'పొన్నియిన్ సెల్వన్' నవల ఆధారంగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన సినిమా పొన్నియిన్ సెల్వన్. రెండు భాగాలుగా తీర్చిదిద్దిన ఈ సినిమా ఘన విజయం సొంతం చేసుకుంది. తాజాగా ప్రకటించిన ప్రతిష్టాత్మక ఐఫా అవార్డులలో ఈ సినిమా సత్తా చాటింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ అంతా కలిసి ఫోటో షూట్ నిర్వహించారు. ఈ ఫోటోలను శోభిత ఇన్స్టాలో పోస్ట్ చేస్తూ ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. ఈ ఫోటోలో హీరో విక్రమ్‌తో పాటు జయం రవి, కార్తి, ఐశ్వర్యారాయ్, త్రిషలతో కలిసి శోభితా ధూళిపాళ్ల ఫోటోలకి పోజ్ ఇవ్వగా 'వీరందరు ఎవెంజర్స్, నా పిల్లలకు వీళ్ల గురించి చెప్తాను' అంటూ ఆమె తన అభిమానాన్ని చాటుకున్నారు.

## ఎన్టీఆర్`ప్రశాంత్ నీల్ కాంబోలో
# రుక్మిణి వసంత్

గ్లోబల్ స్టార్ యాక్టర్ జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీకి సీక్వెల్ కూడా రాబోతుంది. కాగా మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ 31 కూడా లాంఛ్ చేసి అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పాడు. ఆగస్టులో హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ లాంచింగ్ ఈవెంట్ కూడా గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రాన్ని 2026 జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పుడు రెండు వార్తలు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. ఈ చిత్రంలో సప్తసరాగాలు దాటి ఫేం రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందట. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి అని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ చిత్రం బంగ్లాదేశ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో ఉండబోతున్నట్టు ఇంకో వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ వార్త అఫీషియల్ కానప్పటికీ మూవీ లవర్స్, ఫ్యాన్ మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.





# నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు..




హీరో రామ్‌చరణ్ నటిస్తున్న గేమ్ ఛేంజర్ నుంచి తాజాగా 'రా మచ్చా మచ్చా..' అంటూ రెండో పాట విడుదలైంది. ఈ పాట ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్‌పై ఉపాసన, సమంతలు ప్రశంసలు కురిపించారు. రామ్‌చరణ్ తన పాటను షేర్ చేస్తూ.. 'ఈ భారీ పాటను నేను ఆనందించినట్లు.. మీరూ ఆనందిస్తున్నారని ఆశిస్తున్నా' అని రాశారు. ఈ పోస్ట్‌పై ఉపాసన స్పందిస్తూ.. మిస్టర్ సీ.. మీ డ్యాన్స్‌తో హై ఓల్టేజ్ పుట్టించారని రిప్లై ఇచ్చారు. ఇక, సమంత స్పందిస్తూ.. నిన్నెవరూ మ్యాచ్ చేయలేరు అంటూ.. 'అన్‌మ్యాచ్‌బుల్' అని పేర్కొన్నారు. దానికింద ఫార్మల్ ప్యాంట్, షర్ట్ ధరించి ఎవరు ఇలా డ్యాన్స్ చేయగలరు.. అంటూ రాసుకొచ్చారు. ఇదిలాఉండగా.. రామ్‌చరణ్ కథానాయకుడిగా, శంకర్ దర్శకత్వంలో 'గేమ్‌ఛేంజర్' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలోని 'రా మచ్చా మచ్చా'... పాటని సోమవారం విడుదల చేశారు. ఈ పాటకి తమన్ స్వరాలు సమకూర్చగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. నకాశ్ అజీజ్ ఆలపించారు. ఈ సినిమా క్రిస్మస్ సందర్భంగా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రామ్‌చరణ్‌తో కియారా అద్వానీ, అంజలి, ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరామ్, నవీన్‌చంద్ర, ప్రకాశ్‌రాజ్‌తో పాటు పలువురు కీలక ప్రాతల్లో నటిస్తున్నారు.



# నిలకడగా రజనీకాంత్ ఆరోగ్యం



సూపర్ స్టార్ రజనీకాంత్ అస్వస్థతకు గురై ప్రస్తుతం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వైద్యులు తలైవాకి చిన్నపాటి సర్జరీ చేశారు. అనుభవగ్నులైన ముగ్గురు వైద్యులు రజనీకాంత్‌కు పొత్తికడుపు కింది భాగంలో స్టెంట్ వేశారు. ఈ పక్రియ విజయవంతమైనట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ప్రస్తుతం రజనీకాంత్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. రెండు లేదా మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రజనీకాంత్ సోమవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కడుపులో తీవ్రమైన నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయనను చెన్నైలోని అపోలో దవాఖానకు తరలించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి సతీశ్ ఆధ్వర్యంలోని ప్రత్యేక వైద్యుల బృందం సూపర్‌స్టార్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇక తలైవా దవాఖానలో చేరిన విషయం తెలుసుకున్న ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం రజనీకి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.



# మీ బాధ్యత మాదే

- వయోవృద్ధులకు సీతక్క హామీ
- రవీంద్రభారతిలో ఉత్సహంగా అంతర్జాతీయ వయోవృద్ధుల వేడుక




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సొంత బిడ్డలా వయోవృద్ధుల సంక్షేమ భాధ్యతను ప్రజా ప్రభుత్వం నిర్వర్తిస్తుందని పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క హామీ ఇచ్చారు. వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టాన్ని పకడ్బంధిగా అమలుచేయడంతో పాటు..పిల్లల ప్రేమకు నోచుకోని తల్లిదండ్రులకు తిరిగి ఆస్తిని అప్పగించే చర్యలు చేపడుతామన్నారు. రవీంద్ర భారతిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అట్టహసంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హజరైన మంత్రి సీతక్క వయోవృద్ధుల ఫిర్యాదు నమోదు కోసం రూపొందించిన యాప్ ను లాంచనంగా ప్రారంభించారు. ఇక నుంచి ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాలకు వెల్లకుండానే మీ సేవా కేంద్రాల్లోనే వయోవృద్ధులు ఫిర్యాదు చేసుకునే విధానాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. వయోవృద్ధుల కోసం ఆన్ లైన్ ఫిర్యాదు విధానాన్ని ప్రవేశ పెట్టిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పెద్దల కష్టాలు, కన్నీళ్లు పంచుకోవడానికి ఒక రోజు ఉండాలని ఐక్య రాజ్య సమితి వయోవృద్ధుల దినోత్సవాన్ని ప్రకటించిందని గుర్తు చేశారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మీ సేవ కేంద్రాల ద్వారా ఫిర్యాదులు చేసుకోవచ్చని తెలిపారు. వయోవృద్ధుల కోసం ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14567 సేవలను మరింత పటిష్ట పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వయో వృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ డైరెక్టర్ శైలజ, భారి సంఖ్యలో వయోవృద్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వయోవృద్ధుల ఆటలు, పాటలు, నృత్యాలతో వేడుకలు మారుమోగింది.



### పెద్దలను గౌరవించే సంస్కారం నేర్పాలి..: కలెక్టర్ సత్య శారద

పెద్దలను గౌరవించే సంస్కారాన్ని పిల్లలకు వారి తల్లిదండ్రులు చిన్న తనం నుంచే అలవాటు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యుడు, 102 సంవత్సరాల వయోవృద్ధుడు, కర్రసాము చేసే మాధవ రావుని కలెక్టర్ సత్కరించారు. ఓల్డ్ ఏజ్ హోమ్స్ లో పలు క్రీడాల్లో గెలుపొందిన వయోవృద్ధులకు బహుమతులు అందించారు.

### చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీఓ నారాయణ

వయోవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు-వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 వచ్చిందని, అట్టి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి కె.నారాయణ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినం సందర్భంగా మంగళవారం పరకాల కాలేజీ గ్రౌండ్ లోని పెన్షనర్స్ బిల్డింగ్ లో తల్లిదండ్రులు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2007 పై అవగాహన సదస్సు జరిగింది. వయో వృద్ధుల సంక్షేమ సంఘం పరకాల అధ్యక్షులు రేపాల నరసింహ రాములు అధ్యక్షతన జరిగిన ఈసదస్సుకు ఆర్డీఓ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో వయవృద్ధుల సంక్షేమ సంఘం పరకాల గౌరవాధ్యక్షులు భూషి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సమ్మయ్య, ముఖ్య సలహాదారులు డాక్టర్ సిరికొండ శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు పోరండ్ల కైలాసం, ముదురుకోళ్ల సంపత్, ఐసీడీఎస్ హబ్ కోఆర్డినేటర్ కళ్యాణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రచార కార్యదర్శి సుంకర రామన్న అతిథులకు స్వాగతం పలకగా, ట్రెజరర్ ఎడ్ల సుధాకర్ వందన సమర్పణ చేశారు. 80 మంది వయోవృద్ధులు పాల్గొన్న ఈ సమావేశంలో 80 సంవత్సరాలు పైబడిన పావుశెట్టి వైకుంఠం (85), చందుపట్ల జంగారెడ్డి (81) లను శాలువాలతో సత్కరించారు.



### వయోవృదులను ఆదరించండి : కోడిమాల శ్రీనివాసరావు

ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ సందర్భంగా ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వయవృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వయోవృద్ధులు మన కుటుంబ వ్యవస్థ, సంస్కృతి సాంప్రదాయాలకు, ఆర్థిక వ్యవస్థలలో వారి యొక్క పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇది మంచి పరిణామం కాదన్నారు. వారిని అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారి ముందుచూపు మన అభివృద్ధికి బాటలుగా నిలుస్తోందన్నారు. సంస్కృతి సాంప్రదాయాలకు వయోవృద్ధులు ప్రతిబింబాలన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు వాలంటీర్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఫయాజ్, శివరాజ్ , సాత్విక్, దేవిశ్రీప్రసాద్, మనివిహార్, ఉదయశ్రీ, స్వాతి, రాజనందిని, మిన్ను తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పరంగా సహకరించండి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** రంగశాయిపేట మహంకాళి గుడి మైదానంలో అక్టోబర్ 12న నిర్వహించనున్న రావణవద కార్యక్రమానికి ప్రభుత్వపరంగా వివిధ శాఖల వారీగా తగిన ఏర్పాట్లు చేయించాలని రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవిని కలిసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, కత్తెరపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలిపై దాడి

- అడ్డుకున్న పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి తన ఇంటికి తిరిగి వెళుతున్న ఉపాధ్యాయురాలిపై సహోద్యోగి కుటుంబ సభ్యులు, బంధువులు దాడి చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. మధనతుర్తి శివారు ఓ తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా బాధితురాలితోపాటు మరో ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తున్నారు. అయితే భర్తను కోల్పోయి ఒంటిరిగా నివసిస్తున్న సదరు ఉపాధ్యాయురాలి ఇంటికి తన భర్త అయిన సహోద్యోగి తరుచూ వెలుతున్నాడన్న కోపంతో సోమవారం విధులు ముగించుకొని తొర్రూర్ లోని తన ఇంటికి ద్విచక్రవహాణంపై వెళుతున్న క్రమంలో మార్గ మధ్యలో అడ్డగించిన ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులు, బంధువులు అమెపై దాడి చేశారు. మూకుమ్మడిగి జరిగి దాడిలో ఉపాధ్యాయురాలికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు దాడిని అపే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువురిని పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు.

# బీసీల బతుకులపై బతుకమ్మ పాట..

బీసీల బతుకులు ఉయ్యాలో
ఆగం ఆగం అయితుంది ఉయ్యాలో..
ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లు ఉయ్యాలో
మా నోట్ల మన్ను కొట్టే ఉయ్యాలో
ఒకటి రెండు శాతం ఉంటారు ఉయ్యాలో
పది శాతం ఎట్ల ఇచ్చేను ఉయ్యాలో
ఇదెక్కడి న్యాయం అని అడిగితే ఉయ్యాలో
అధికారం మా చేతిలో ఉన్నది అన్నారు ఉయ్యాలో
అధికారం నీకు ఎట్లా వచ్చింది ఉయ్యాలో
మీరే ఓటేసి గెలిపించిర్రు అన్నారు ఉయ్యాలో
తెలివి తక్కువొౢలంమైనము ఉయ్యాలో
ఆళ్ల మాటలు నమ్మి ఉయ్యాలో
ఇప్పటికైనా సోయి తెచ్చుకోండి ఉయ్యాలో
మన ఓట్లు మనమేసుకోవాలి ఉయ్యాలో
మహిళా రిజర్వేషన్లు బిల్లు అన్నారు ఉయ్యాలో
33 శాతం ఇచ్చినారు ఉయ్యాలో
అందులో మనకెంత వాటాని అడిగితే ఉయ్యాలో
మీకెక్కడున్నది అన్నారు ఉయ్యాలో
అట్లయితే ఏమైతది అని అడుగుతాను మావోలు ఉయ్యాలో
దొరలు పోయి దొరసానులు వస్తారు ఉయ్యాలో
మహిళా రిజర్వేషన్లు ఉయ్యాలో
మా బీసీల వాటాలు ఇయ్యాలే ఉయ్యాలో
ఈడబ్ల్యూసీ మహిళా రిజర్వేషన్లు వస్తే ఉయ్యాలో
బీసీ, ఎస్సీ, ఎస్టీ బతుకులు ఆగమయితాయి ఉయ్యాలో
మన పోరగాళ్లు చదువుకు దూరమైతరు ఉయ్యాలో
నౌకర్ల మాట అసలే ఉండదు ఉయ్యాలో
నౌకర్లే పాయే ఉయ్యాలో
ఇక రాజ్యాధికారం ఎక్కడినుంచి వస్తది ఉయ్యాలో
మనవాట కూడా వాళ్ల తింటాను ఉయ్యాలో
ఇక నీ కడుపు ఏడ నిండుతది ఉయ్యాలో
నీ కంచంలో బుక్కలు ఉయ్యాలో
ఆడి కంచంలోన వేసుకుంటారు ఉయ్యాలో
ఇప్పటికైనా తెలుసుకోకుంటే ఉయ్యాలో
భవిష్యత్తు తరాల బతుకులు ఆగమైతాయి ఉయ్యాలో
మరొకసారి మన జీవితాలు ఉయ్యాలో
ఉరికొయ్యల ఊగులాడుతాము ఉయ్యాలో
బతుకు బరువు అయిపోతది ఉయ్యాలో
పురుగుల మందే మనకు గతి అయితది ఉయ్యాలో
తెలంగాణలో ఎలక్షన్లప్పుడు ఉయ్యాలో
కామారెడ్డిలో బీసీలకు 42 శాతం ఇస్తానన్నారు ఉయ్యాలో
ఇప్పుడేమో చల్లబడ్డారు ఉయ్యాలో
మల్ల మా నోట్లో మన్ను కొట్టేందుకు ఉయ్యాలో
స్థానిక సంస్థల్లో ఇస్తానన్నారు ఉయ్యాలో
అడుగుతే దాటేతాండ్రు ఉయ్యాలో
మేము అడిగేది ఏమన్నా మీ అయ్యా సొమ్మా ఉయ్యాలో
మేమెంతో మాకు అంత వాటా ఇయ్యమన్నం ఉయ్యాలో
ఇప్పుడు కాకపోతే ఉయ్యాలో
మనకు ఇంకెప్పుడూ రాదు బీసీలకు రిజర్వేషన్లు ఉయ్యాలో..
ఇంటికి ఒక్కలంటూ ఉయ్యాలో, రోడ్డు పైకి రావాలే ఉయ్యాలో
మన పాట మనం పాడుకొని ఉయ్యాలో
మన హక్కులు మనం తెచ్చుకోవాలి ఉయ్యాలో
ఇది చివరి అవకాశం బీసీలకు ఉయ్యాలో
లేకుంటే వెనుకబడి బానిసత్వంలోకి పోతాము ఉయ్యాలో..
కుల గణన చేస్తే ఉయ్యాలో ..
మన లెక్క తేలిపోతుంది కదా ఉయ్యాలో
అప్పుడు ఆలజాతకాలు ఉయ్యాలో ..
మన చేతిలోకి వత్తది కదా ఉయ్యాలో
అందుకే చేస్తే లేరు ఉయ్యాలో
ఆ నీ అధికారం పోతదని ఉయ్యాలో..
ఇప్పుడైనా మేలుకోండి ఉయ్యాలో
బీసీ జనమంత ఉయ్యాలో ..ఓటేసేటప్పుడు ఉయ్యాలో
మనోడు ఎవడో మందోడు ఎవడో చూసి వెయ్యండి ఉయ్యాలో..



తాడిశెట్టి క్రాంతి కుమార్
తెలంగాణ ఉద్యమకారుడు,
రాజకీయ విశ్లేషకుడు,
హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్,
తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్,

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com